క్లుప్తంగా

నేడు రేవంత్‌రెడ్డి పర్యటన

మద్దూరు: మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి మండలాల్లో హాథ్‌సే హాథ్ జోడో యాత్ర సన్నాహకలో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం పర్యటిస్తారని పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మద్దూరు ఉదయం 11 గంటలకు ఎస్సీ బాలుర పాఠశాల నుంచి పాదయాత్రగా మద్దూరు జీపీ పాతబస్టాండ్, ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లి రాజీవ్‌గాంధీ చౌరస్తాలో పార్టీ జెండావిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం గ్రీన్ ప్యాలెస్‌లో మండల కార్యకర్తలతో సమావేశానికి హాజరవుతారని తెలిపారు. ఇక్కడ నుంచి కొత్తపల్లి బువమ్మ దేవాలయం ఆవరణలో కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

రికార్డుల పరిశీలన



ఊట్కూరు: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం మక్తల్ సీఐ సీతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతిభద్రతల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ రాములు, హెడ్‌కానిస్టేబుల్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కోస్గి: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నర్సిములు రూ. 10 వేల విలువైన స్టడీ మెటీరియల్ అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించేందుకు గ్రామానికి చెందిన శ్రీనాథ్ ముందుకు వచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరేందర్‌రెడ్డి, హెచ్‌ఎం అనంతప్ప, ఎంపీటీసీ సబితా తదితరులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం తేవాలి

మక్తల్: కనీస మద్దతు ధర చట్టం తీసుకురావాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. గురువారం పట్టణంలో పంటలకు కనీస మద్దతు ప్రకటించాలని కోరుతూ ఏఐకేపీకేఎస్ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, అజయ్, వెంకటేష్, నర్సిములు, ఈశ్వరయ్య, సిద్దు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

నారాయణపేట టౌన్: పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కిసాన్ మోర్చా, సీఐటీయూ సంయుక్త అధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రైతుల ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. సుభాష్‌రోడ్ నుంచి పాతబస్టాండ్, చౌక్‌బజార్, సత్యనారాయణ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిపారుసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, జిల్లా కన్వీనర్ బాల్‌రాం, కో–కన్వీనర్ ఆంజనేయులు, క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు కాశీనాథ్, అంజిలయ్యగౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, వాకిటి వెంకటయ్య, దస్తప్ప, హన్మంతు, నరహరి పాల్గొన్నారు.



నారాయణపేటలో చిన్నారులు..



కోస్గిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి పర్వీన్ బేగం



మాగనూర్ జెడ్పీ పాఠశాల వద్ద..



దామరగిద్ద రైతు వేదిక ఆవరణలో..

మహనీయుల త్యాగం ఘనం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించారు. యువత త్రివర్ణ జెండాలతో ఊరేగింపు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. కార్యక్రమంలో జడ్జి పర్వీన్ బేగం, ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎస్.రాజేందర్‌రెడ్డి, డీఈఓ లియాకత్‌అలీ, డీఎంహెచ్‌ఓ రాంమనోహర్‌రావు, డీఎం ఆంజనేయులు, సీఐ శ్రీకాంత్‌రెడ్డి, సీతయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, సునీత, తహసీల్దార్ సురేష్, అమీర్, రవి, రాణాప్రతాప్‌సింగ్, మమత, సీహెచ్ తిరుపతి, తిరుపతయ్య, దానయ్య, రామ్‌కోటి, నాగలక్ష్మి, ప్రమీల, ఎంపీడీఓ విజయలక్ష్మి, శ్రీధర్, రాజు, యశోదమ్మ, సద్గుణ, శశికళ, ఏఓలు సుదర్శన్‌గౌడ్, హరిత, ఉదయ్‌కాంత్, అరవింద్, ఎస్ఐ విజయ్‌భాస్కర్, నరేందర్, సతీష్, శ్రీనివాసులు, రాములు, పర్వతాలు, ఎంపీపీలు పూర్ణిమపాటీల్, శ్యామలమ్మ, ఎల్కోటి లక్ష్మి, వనజదత్తు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సప్ప, జెడ్పీటీసీలు అంజనమ్మపాటీల్, లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కన్న జగదీష్, హెచ్‌ఎంలు శివరాజ్, స్పందన, సురేశ్, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిప్పన్న, నాగం చంద్రశేఖర్‌రెడ్డి, నిజాముద్దీన్, రమేష్, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, ఈదప్ప, ఎంఈఓలు వెంకటయ్య, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, చైర్‌పర్సన్ పావని, సీడీపీఓ సరోజిని, గందె అనుసూయ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ



మరికల్‌లో..



ధన్వాడలో యోగా ఆసనాలు ప్రదర్శిస్తున్న బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు



మక్తల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



మాగనూర్ పీహెచ్‌సీలో..



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ నాగలక్ష్మి



కృష్ణాలో..



లక్ష్మీపూర్‌లో చిన్నారుల నృత్యాలు..



కోస్గిలో..



మద్దూరులో విద్యార్థుల వేషధారణ



ధన్వాడ ఎంపీడీఓ కార్యాలయంలో..



ఊట్కూర్‌లో..

ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేయొద్దు

మరికల్: ఇథనాల్ కంపెనీ ఏర్పాటు నిర్ణయం ఉపసంహరించుకోవాలని చిత్తనూర్, ఎక్లాస్‌పూర్ గ్రామస్తులు నిరసన తెలిపారు. గురువారం కంపెనీ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద ప్లకార్డులు పట్టుకొని కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మురళి, లక్ష్మయ్య మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ నుంచి పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం లేదని, అసైన్డ్ భూమి అక్రమించుకోలేదని కంపెనీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కంపెనీకి విద్యుత్ సరఫరా కోసం భారీ వృక్షాలను నేలమట్టం చేస్తున్నా అటవీ శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కలిసికట్టుగా పోరాడుదాం



మాట్లాడుతున్న బాబుమియా

నారాయణపేట రూరల్: ప్రైవేటు నర్సింగ్‌హోంలలో పనిచేస్తున్న నర్సులు, ఇతర వర్కర్లు కలిసికట్టుగా పోరాడుదామని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బాబుమియా అన్నారు. స్థానిక సత్యనారాయణస్వామి దేవాలయంలో గురువారం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సవితారాణి, ప్రధాన కార్యదర్శిగా శారద, కోశాధికారిగా అన్నమ్మ, గౌరవ అధ్యక్షుడిగా రవికుమార్‌లతో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాబుమియా మాట్లాడుతూ నర్సులు, ఇతర సిబ్బంది చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మద్దూరు: మండలంలోని రెనివట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శేఖర్, కన్కప్ప, అంజి, వీరితోపాటు మరో 50 మంది కార్యకర్తలు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు సలీం నివాసం వద్ద పార్టీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, సర్పంచ్ షేక్‌మీరాన్, నాయకులు హన్మిరెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రాములుగౌడ్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న రెనివట్ల మాజీ సర్పంచ్ సాయమ్మ

శంకరలింగేశ్వర దేవాలయం ప్రారంభం

మక్తల్: మండలంలోని పారేవులలో గురువారం శంకరలింగేశ్వర దేవాలయాన్ని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహాగణపతి, శివలింగం, నందీశ్వర విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. గ్రామంలో పలు వీధులలో స్వాగత తోరణాలు కట్టారు. ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహాగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జలంధర్‌రెడ్డి, సర్పంచు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ ఆశిరెడ్డి, కావలి తాయప్ప, గోవర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఎన్ఆర్ఐ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, అరుణ్‌కుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఓర్వలేకనే ఎమ్మెల్యేపై విమర్శలు

నారాయణపేట: అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిపై బీజేపీ సీనియర్ నాయకుడు నాగురావు నామాజీ విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ యువజన నాయకుడు శ్రీపాద్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధిలో బీజేపీ నాయకులు భాగస్వాములు కావాలని అంతేకాని అడుగడునా అడ్డుకోవడం సరికాదన్నారు. అదేవిధంగా గందెచంద్రకాంత్ మాట్లాడుతూ నాగురావు భూకబ్జాలను ప్రొత్సహిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో ఎంపీపీ అమ్మకోళ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు విజయ్‌సాగర్, సుదర్శన్‌రెడ్డి, చెన్నారెడ్డి, గురులింగం, సుభాష్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీపాద్



కల్వాల్ ప్రాథమిక పాఠశాలలో..



ఓబులాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో..

సామూహిక అక్షరాభ్యాసం



మక్తల్‌లో చిన్నారులతో అక్షరాభ్యాసం చేస్తున్న తల్లిదండ్రులు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలతో పాటు అశోక్‌నగర్, ధూల్‌పేట, రామాలయంలో వేరువేరుగా వసంత పంచమి, సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని సాహిమూక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అంతకముందు వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సరస్వతి దేవి గాయత్రి హోమం చేశారు. కలశ పూజలో భాగంగా పసుపు, కుంమార్చన చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ తమ చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, సరస్వతీ విద్యాపీఠం ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంటి ఎల్లప్ప, దూస సీతారాములు, ప్రధానాచార్యులు దత్తు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అప్పిరెడ్డిపల్లిలో..

నారాయణపేట రూరల్: మండలంలోని అప్పిరెడ్డిపల్లి శిశుమందిర్ పాఠశాలలో గురువారం చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోమం నిర్వహించి స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం సరస్వతిమాత చిత్రపటం వద్ద చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యాకారిణి బాలవర్ధన్, సర్పంచ్ ప్రభావతి, ఎంపీటీసీ జయలక్ష్మి, సుభాన్ రెడ్డి, విశ్వనాథ్ పాల్గొన్నారు.

మక్తల్: వసంత పంచమి సందర్భంగా గురువారం పట్టణంలో శ్రీసరస్వతి శిశు మందిరంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రఘుప్రసన్నబట్ ఆధ్వర్యంలో, మాద్వార్, మంతన్‌గోడ్, గుడిగండ్ల, లింగపల్లి పాఠశాలలో చిన్నారులకు అక్షరభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ, జనార్దన్, వెంకటేష్, అంజనేయులు కుర్మయ్య, సుగుణ, శ్రీఅచార్యులు హెచ్‌ఎం నర్సిరెడ్డి, అనిల్‌గౌడ్, కవిత రాణి తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట సరస్వతీ శిశు మందిరం ఉన్నత పాఠశాలలో..

ఊట్కూరు: మండలంలోని పగిడిమారి, ఓబులాపూర్ అంగన్‌వాడీ కేంద్రాలు, ఊట్కూరులోని సరస్వతీ శిశుమందిర్‌లో గురువారం వసంతపంచమి సందర్భంగా వేద పండితులచే సరస్వతీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భీంరాజు, పాఠశాల అధ్యక్షుడు గరిడి లక్ష్మారెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు చక్రవేణి, విజయలక్ష్మి, రేణు తదితరులు పాల్గొన్నారు.

కల్వాల్‌లో..

నర్వ: మండలంలోని కల్వాల్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీమాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాలను దిద్దించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసన్నకుమారి, సర్పంచ్ మహేశ్వరమ్మ, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంపయ్య, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు గీత, సుదర్శన్, అంగన్‌వాడీ టీచర్ భాగ్యమ్మ, ఆశాలు జయమ్మ, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పల్లకీ సేవ

మక్తల్: మండలంలోని మాద్వార్‌లో గట్టు తిమ్మప్ప స్వామి (లక్ష్మీవెంకటేశ్వరస్వామి) పల్లకీ సేవను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారిని రాజేశ్వర్‌రావు ఇంటి నుంచి భక్తి గీతాలు ఆలపిస్తూ కొండపైకి తీసుకొచ్చారు. కృష్ణానది జలంతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కోలాటం, చిన్నారులు దాండియా నృత్యాలు, అడుగుల భజన చేస్తూ ఊరేగింపుతో పల్లకీ సేవ నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపులో 101 మంగళ హారతి ఇచ్చి మహిళలు భక్తిని చాటుకున్నారు. గుట్టకింద భాగంలో ఉన్న పద్మావతి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, సర్పంచు లక్ష్మమ్మ, ఎంపీటీసీ ఇందిర తదితర భక్తులు పాల్గొన్నారు.



మాద్వార్‌లో లక్ష్మీవెంకటేశ్వరస్వామిని పల్లకిలో ఊరేగింపుతో తీసుకెళ్తున్న భక్తులు